నమస్తే తెలంగాణ నిపుణ II Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
శనివారం 28 అక్టోబర్ 2023

భారత అణుశక్తి పితామహుడు ఎవరు?
హెచ్.జె. భాభా

ప్రపంచంలో 4వ స్థానంలో ఉన్న భారత్‌లో రైల్వే రవాణా మొట్టమొదటి సారిగా 1853లో ఎక్కడి నుంచి ఎక్కడ వరకు ప్రారంభమైంది?
బాంబే నుంచి థానే వరకు

శాతవాహనుల కాలం నాటి ‘భోగ’, ‘భాగ’ అనేవి?
వ్యవసాయదారులు చెల్లించే పన్నులు

# అత్యధిక వర్షపాతం సంభవించే మాసిన్‌రాం ఏ కొండల్లో ఉంది?




27వ తేదీ తరువాయి

**41. తుపాకీని పేల్చినప్పుడు బుల్లెట్ ముందుకు పోతుంది. అయితే తుపాకీ కొంత వెనుకకు రావడంలో ఇమిడి ఉన్న నియమం?**
1. న్యూటన్ మొదటి గమన నియమం
2. న్యూటన్ రెండో గమన నియమం
3. ద్రవ్యవేగ నిత్యత్వం
4. శక్తి నిత్యత్వం

**42. విశ్వగురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని చెప్పిన శాస్త్రవేత్త?**
1. టాలమీ 2. కోపర్నికస్
3. న్యూటన్ 4. కెప్లర్

**43. స్టెరేడియన్ అనేది దేనికి ప్రమాణం?**
1. కోణం 2. ఘనకోణం
3. ఖగోళదూరం 4. భారం

**44. కింది వాటిలో కృత్రిమ రేడియోధార్మిక శ్రేణి ఏది?**
1. నెప్ట్యూనియం 2. యురేనియం
3. ఆక్టినియం 4. థోరియం

**45. క్యాలిక్యులేటర్‌ను కనుగొన్నది?**
1. లారెన్స్ 2. పాస్కల్
3. డైమ్లర్ 4. బ్రౌసా

**46. నోటిలో జరిగే జీర్ణక్రియకు తోడ్పడే వివిధ వ్యవస్థ లేవి?**
1. కండర వ్యవస్థ 2. నాడీ వ్యవస్థ
3. కండర వ్యవస్థ, నాడీ వ్యవస్థ
4. పైవేవీ కావు

**47. డయాలసిస్‌లో ఉపయోగించే పదార్థాలు/ వస్తువులు?**
1. హెరిపాస్ 2. సెల్లోఫిన్
3. డయలైజర్ 4. పైవన్నీ

**48. జతపర్చండి.**
1. ఉపజిహ్వక ఎ. ప్లూరా
2. స్వరపేటిక బి. వాయు రవాణా
3. వాయుగోణులు సి. వాయు వినిమయం
4. ఊపిరితిత్తులు డి. స్వర తంత్రులు
5. హిమోగ్లోబిన్ ఇ. ఆహార వాయు నియంత్రణ
1. 1-డి, 2-బి, 3-ఇ, 4-సి, 5-ఎ
2. 1-ఎ, 2-బి, 3-డి, 4-సి, 5-ఇ
3. 1-ఇ, 2-డి, 3-సి, 4-ఎ, 5-బి
4. 1-ఇ, 2-డి, 3-ఎ, 4-సి, 5-బి

**49. ల్యూకోసైట్స్‌కు సంబంధించి సరికానిది ఏది?**
1. వీటి సంఖ్య 9,000/ క్యూబిక్ మి.లీ
2. ల్యూకోసైట్స్ జీవిత కాలం 12-13 రోజులు
3. వీటి ఆకారం బల్ల బరుపు
4. ల్యూకోసైట్స్ సంఖ్య తగ్గితే ‘ల్యూకోపీనియా’ వస్తుంది

**50. కింది వాటిని జతపర్చండి.**
విటమిన్ శాస్త్రీయనామం
ఎ. విటమిన్-ఎ 1. రెటినాల్
బి. విటమిన్-ఇ 2. యాంటీ స్టెరిలిటీ విటమిన్
సి. విటమిన్-డి 3. యాంటీ రికెట్స్
డి. విటమిన్-కె 4. యాంటీ బ్లీడింగ్
1. ఎ-4, బి-3, సి-2, డి-1
2. ఎ-3, బి-4, సి-1, డి-2
3. ఎ-1, బి-2, సి-3, డి-4
4. ఎ-2, బి-1, సి-3, డి-4

**51. సరికాని దాన్ని గుర్తించండి?**
1. మస్తిష్క మేరు వర్ణరహిత క్షారయుత ద్రవం
2. రక్త కేశనాళికా ప్లక్షం నుంచి గాలనం ద్వారా కోష్టకాల లోనికి చేరుతుంది
3. ప్రతి రోజూ నాలుగుసార్లు పునఃచక్రీయం చేయటం ద్వారా వ్యర్థ పదార్థాలను మెదడు నుంచి తొలగిస్తుంది
4. మస్తిష్క మేరు ద్రవం ఎటువంటి రక్షణను మెదడుకు కల్పించదు

**52. ధమని వ్యాసాన్ని, కంటిపాప వ్యాసాన్ని పెంచటంలో తోడ్పడే హార్మోన్?**
1. టెస్టోస్టిరాన్ 2. ఆక్సిటోసిన్
3. ఎడ్రినలిన్ 4. థైరాక్సిన్

**53. కింది వాటిలో పుర్రెలోని ఎముకలను గుర్తించండి?**
1. లలాటకాస్థి, కుడ్యాన్స్, ఉరోస్థి, ట్రోక్లియా
2. స్పీనకీయం, సేవకం, కణతాస్థులు, అంసఫలకం
3. లలాటకాస్థి, కుడ్యాస్థులు, స్పీనకీయం, సేవకం
4. అనుకపాలాస్థులు, స్పీనకీయం, ట్రోక్లియా, పటెల్లా

**54. మెదడులోని ఏ భాగం ద్వారా వాసన సంకేతాలు ప్రసారం చెందవు?**
1. ఘ్రాణ లశునం 2. పూర్వ మెదడు
3. 1, 2 4. హైపోథలామస్

**55. శాఖీయ ప్రత్యుత్పత్తి ద్వారా ఉద్భవించిన మొక్కలను ఏమని పిలుస్తారు?**
1. క్లోన్‌లు 2. సిద్ధబీజ మొక్కలు
3. శాఖీయ మొక్కలు
4. అలైంగిక మొక్కలు

**56. వైరస్ వల్ల మనుషుల్లో కలిగే వ్యాధి?**
1. విషపడిశం (ఇన్‌ఫ్లూయెంజా)
2. మలేరియా
3. కలరా
4. అతిసారం(డయేరియా)

**57. కింది వాటిని జతపర్చండి?**
ఎ. సాలెపురుగులు 1. పరినాలజీ
బి. సరీసృపాలు 2. హెర్పటాలజీ
సి. కప్పలు 3. బాట్రకాలజీ
1. ఎ-1, బి-2, సి-3
2. ఎ-3, బి-2, సి-1
3. ఎ-1, బి-3, సి-2
4. ఎ-2, బి-3, సి-1

**58. యాపిల్‌లో తినడానికి ఉపయోగపడే భాగం?**
1. థలామస్ 2. కార్పెల్
3. ఎండోకార్ప్ 4. మోనోకార్ప్

**59. కిరణజన్య సంయోగక్రియ జరిగేది?**
1. రాత్రిపూట
2. రాత్రి, పగటిపూట
3. రాత్రి లేదా పగటిపూట
4. పగటి పూట మాత్రమే

**60. తల్లిదండ్రులు ఇద్దరూ ఫినైల్ కీటోనూరియా జన్యువు కలిగి ఉంటే పుట్టబోయే బిడ్డకు ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎంత?**
1. 50% 2. 100%
3. 75% 4. 25%

**61. రసాయన ఎరువుల్లో ఉండే ప్రధాన మూలకాలు ఏవి?**
ఎ. నైట్రోజన్ (N) బి. ఫాస్ఫరస్ (P)
సి. పొటాషియం (K) డి. క్లోరిన్ (Cl)
1. ఎ, బి 2. బి, సి
3. డి 4. ఎ, బి, సి

**62. ఆక్సిజన్ రూపాంతరమైన ఓజోన్ స్ట్రాటో ఆవరణంలో ఉండి మనకు చేసే మేలు ఏమిటి?**
1. ఎండను ఆపుతుంది
2. హానికరమైన అతి నీలలోహిత కిరణాలు భూమిని చేరకుండా కాపాడుతుంది
3. ఆమ్ల వర్షాలను ఆపుతుంది
4. కాస్మిక్ కిరణాలను ఆపుతుంది

**63. రేడియో ధార్మికతను కనుగొన్నది?**
1. ఫెర్మి 2. మేరీక్యూరీ
3. హెన్రీ బెకరల్ 4. రూథర్‌ఫర్డ్

**64. కింది వాటిలో అరచేతిలో కరిగిపోయే మూలకం?**
1. ఎకా అల్యూమినియం
2. ఎకా బోరాన్
3. స్కాండియం
4. జెర్మేనియం

**65. ఒక మూలకం ఎలక్ట్రాన్ విన్యాసం $1S^2\ 2S^2\ 3S^2\ 2P^1$ అయితే అది ఒక**
1. జడవాయువు
2. పరివర్తన మూలకం
3. అంతర పరివర్తన మూలకం
4. ప్రాతినిధ్య మూలకం

**66. ఆక్సీకరణం అంటే?**
1. ఆక్సిజన్‌ను కలపడం
2. హైడ్రోజన్‌ను తీసివేయడం
3. ఎలక్ట్రాన్‌లను తీసివేయడం
4. పైవన్నీ

**67. ఆమ్లాలు రుచికి ఎలా ఉంటాయి?**
1. తియ్యగా 2. పుల్లగా
3. చేదుగా 4. వగరుగా

**68. చిన్నపిల్లలకు యాంటాసిడ్ (ఆమ్లతకు విరుగుడు)గా వాడే మిల్క్ ఆఫ్ మెగ్నీషియా రసాయన నామం?**
1. మెగ్నీషియం హైడ్రాక్సైడ్
2. అల్యూమినియం హైడ్రాక్సైడ్
3. మెగ్నీషియం సల్ఫేట్
4. మెగ్నీషియం కార్బోనేట్

**69. కింది వాటిలో సరైన వివరణలను గుర్తించండి.**
a. ఓజోన్ పొర తరుగుదలకు CFCలు కారణం
b. నీటి ఆవిరి, మీథేన్, $CO_2$, CFC లు, నైట్రస్ ఆక్సైడ్‌లు గ్రీన్ హౌస్ వాయువులు
c. శుద్ధ నీటి BOD విలువ 100 ppm
పైవాటిలో సరైనవి?
1. a, b 2. a, c
3. a, b, c 4. b, c

**70. థర్మల్ పవర్ ప్లాంట్‌ల నుంచి గాలిలోకి విడుదలయ్యే కలుషితాలు?**
1. కార్బన్ డై ఆక్సైడ్
2. సల్ఫర్ డై ఆక్సైడ్
3. లెడ్ 4. 1, 2

**71. ప్రకృతిలో లభించే లోహ మూలకాలు లేదా సమ్మేళనాలను ఏమంటారు?**
1. ఖనిజాలు 2. ధాతువులు
3. అర్ధలోహాలు 4. లోహ ఖనిజాలు

**72. లోహాలు మెరవడానికి కారణం?**
1. తెల్లని రంగు 2. గాల్వనైజేషన్
3. లోహాల్లోని స్వేచ్ఛా ఎలక్ట్రాన్లు కాంతిని పరావర్తనం చెందించడం వల్ల
4. లోహాల్లోని ప్రోటాన్లు కాంతిని శోషించుకోవడం వల్ల

**73. నైలాన్ – 6,6 తయారీకి అవసరమయ్యే పదార్థాలు**
1. ఎడిపికామ్లం
2. హెక్సామిథిలీన్ డైఎమీన్
3. 1, 2 4. కాప్రొలాక్టమ్

**74. భార జలం...?**
1. వాయువు అధికంగా కలిగి ఉంటుంది
2. ఖనిజ లవణాలను అధికంగా కలిగి ఉంటుంది
3. హైడ్రోజన్ బదులు డ్యూటీరియం కలిగి ఉంటుంది
4. కర్బన కలుషితాలను కలిగి ఉంటుంది

**75. గాజు రసాయనికంగా వేటి మిశ్రమం?**
1. సోడియం సిలికేట్
2. కాల్షియం సిలికేట్ 3. సిలికా
1. 1, 2 2. 2, 3
3. 1, 3 4. పైవన్నీ

**76. సూర్యకిరణాలు ఒక రేఖాంశం దాటడానికి ఎంత సయయం పడుతుంది?**
1. 4 సె. 2. 4 ని.
3. 4 గం. 4. 14 ని.

**77. ‘ఘనా’ పక్షి సంరక్షణ కేంద్రం ఏ రాష్ట్రంలో ఉంది?**
1. ఒడిశా 2. కర్ణాటక
3. రాజస్థాన్ 4. పశ్చిమ బెంగాల్

**78. కింది వాటిని జతపరచండి?**
రాష్ట్రాలు సరిహద్దు దేశాలు
1. జమ్మూకశ్మీర్ ఎ. నేపాల్, చైనా, భూటాన్
2. పశ్చిమబెంగాల్ బి. భూటాన్, చైనా, మయన్మార్
3. సిక్కిం సి. పాకిస్థాన్, అఫ్గానిస్థాన్, చైనా
4. అరుణాచల్ ప్రదేశ్ డి. భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్
1. 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
2. 1-డి, 2-ఎ, 3-బి, 4-సి
3. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**79. కింది వాటిలో సరికానిది ఏది?**
1. ఎవరెస్ట్ శిఖరం హిమాచల్ పర్వత శ్రేణుల్లో ఉంది
2. ఇది నేపాల్ దేశంలో ఉంది
3. హిమాలయాల్లో ఉత్తరంగా ఉన్న శ్రేణిని ‘హిమాద్రి’ అని పిలుస్తారు
4. హిమాలయాలు సింధూ నది నుంచి బ్రహ్మపుత్ర నదుల వరకు విస్తరించి ఉన్నాయి

**80. మేఘాలయలోని అత్యధిక వర్షపాతం సంభవించే మాసిన్‌రాం ఏ కొండల్లో ఉంది?**
1. నాగా కొండలు 2. మిష్మి కొండలు
3. ఖాసీ కొండలు
4. సాత్పురా కొండలు

**81. భారతదేశంలో ఏ రకమైన అడవులు అధిక విస్తీర్ణాన్ని ఆక్రమించి ఉన్నాయి?**
1. తేమతో కూడిన సమశీతోష్ణ మండల పర్వత ప్రాంత అరణ్యాలు
2. ఉష్ణ మండల అనార్ద్ర సతత హరితాలు
3. ఉష్ణ మండల తేమతో కూడిన సతత హరితాలు
4. పైవేవీ కావు

**82. కింది వాటిలో భిన్నమైనది ఏది?**
1. శబరి 2. సీలేరు
3. ప్రాణహిత 4. కోయన

**83. ప్రతిపాదన (ఎ) : ‘రెడ్ రివర్’ అని బ్రహ్మపుత్ర నదిని పిలుస్తారు**
**కారణం (ఆర్) : ఇది అస్సాం లోయలోని ఎర్రనేలల గుండా ప్రయాణిస్తుంది**
**సరైన దాన్ని గుర్తించండి?**
1. (ఎ), (ఆర్) సరైనవే. (ఆర్), (ఎ)కు సరైన వివరణ
2. (ఎ), (ఆర్) సరైనవే. (ఆర్), (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం

**84. గోవిందసాగర్ సరస్సు ఏ ప్రాజెక్టు వద్ద ఉంది?**
1. గండల్ 2. బియాస్
3. భాక్రానంగల్ 4. రిహండ్

**85. కింది వాటిలో సరైనవి ఏవి?**
1. భంగర్ : పాత ఒండ్రుమట్టితో నిక్షిప్తమైన సారవంతమైన నేలలు
2. బాబర్ : సింధూ – తీస్తా నదుల మధ్య గల శివాలిక్ శ్రేణుల పాదాల వెంట ఉండును.
1. 1 2. 2 3. 1, 2 4. ఏవీ కావు

**86. కింది వాటిలో సరైన దాన్ని గుర్తించండి?**
ఎ. రబీ కాలంలో పంటలు పెరిగేటప్పుడు చల్లని వాతావరణం, కోసేటప్పుడు శీతల వాతావరణం
బి. జైయాద్ అనేది రబీ, ఖరీఫ్ పంట కాలాల మధ్య ఉండే స్వల్ప కాలపు పంట
సి. నైరుతి రుతుపవనాల రాకతో ప్రారంభమయ్యేది ఖరీఫ్ పంట
1. ఎ, బి 2. ఎ, సి
3. బి, సి 4. ఎ, బి, సి

**87. ఇనుప ఖనిజం నిల్వలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం?**
1. జార్ఖండ్ 2. మధ్యప్రదేశ్
3. మహారాష్ట్ర 4. తమిళనాడు

**88. ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫ్యాక్టరీలు ఎక్కడ ఉన్నాయి?**
1. పింప్రి, రుషికేష్, కలకత్తా, న్యూఢిల్లీ
2. కలకత్తా, భిలాయ్, కోట, అల్వే
3. సింద్రి, గోరఖ్‌పూర్, తాల్చేర్, రామగుండం
4. నేపానగర్, పిలాని, పనాజి, ముంబయి

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 41-3 | 42-3 | 43-2 | 44-1 |
| 45-2 | 46-3 | 47-4 | 48-3 |
| 49-3 | 50-3 | 51-4 | 52-3 |
| 53-3 | 54-4 | 55-1 | 56-1 |
| 57-1 | 58-1 | 59-4 | 60-4 |
| 61-4 | 62-2 | 63-3 | 64-1 |
| 65-4 | 66-4 | 67-2 | 68-1 |
| 69-1 | 70-4 | 71-4 | 72-3 |
| 73-3 | 74-3 | 75-4 | 76-2 |
| 77-3 | 78-3 | 79-1 | 80-3 |
| 81-3 | 82-4 | 83-1 | 84-4 |
| 85-3 | 86-3 | 87-1 | 88-3 |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639